**నిమిత్త టీచర్లు మరియు సర్వ బ్రాహ్మణ కులభూషణ సోదరీ సోదరులకు మధుర స్మృతిపత్రము (12-11-16)**

ప్రాణప్రియులు, సర్వుల హితులు అయిన మధురాతి మధురమైన శివ భోళానాథ తండ్రికి అతి ప్రియులు, బాప్‌దాదా యొక్క అల్లారు ముద్దు పిల్లలు, సదా నిశ్చింతాపురానికి నిశ్చింత చక్రవర్తులు అయిన నిమిత్త టీచరు అక్కయ్యలు మరియు దేశ విదేశాలలోని సర్వ బ్రాహ్మణ కులభూషణ సోదరీ సోదరులు ఈశ్వరీయ స్నేహ సంపన్నమైన మధుర ప్రియస్మృతులను స్వీకరించండి.

సమాచారమేమనగా – ప్రియమైన అవ్యక్త బాప్‌దాదా యొక్క ఈ సుందరమైన సీజన్ మనసుకు ఎంతో ఊరటనిస్తుంది! దేశ విదేశాల్లో నలుమూలలా ఉన్న బాబా యొక్క అనేకానేకమైన క్రొత్తా పాతా పిల్లలందరూ బాప్‌దాదాతో సమ్ముఖంగా మిలనము చేసేందుకు, మధురమైన దృష్టి మరియు వరదానాలతో తమ ఒడిని నింపుకునేందుకు చేరుకుంటున్నారు. శాంతివనములో అయితే వేలాది సోదరీ సోదరులతో చాలా మంచి సందడి నెలకొని ఉంది. సంగమయుగములో మనందరి ఈ జీవనయాత్ర బాబాతో పాటే ఉంది. బాబాకు చెందినవారిగా అయినప్పటి నుండి బాబా తోడుగా ఉన్నారు. మనందరమూ ఒకటే, ఒకరికి చెందినవారమైనప్పటికీ మన మధ్య పరస్పరంలో ఉన్న ఈ సోదరీ సోదర సంబంధము చాలా మంచిగా అనిపిస్తుంది, అందరూ చాలా ప్రియమైనవారిగా అనిపిస్తారు. వాయుమండలము ఎంతటి సత్యత, ప్రేమతో కూడుకున్నదై ఉంది. మనమందరమూ ఎగురుతున్నట్లుగా అనిపిస్తుంది, భూమిపై కాళ్ళు ఆనటం లేదు. ఎగరటంలో మజా అనిపిస్తుంది కదా. కానీ ఎవరైతే డబల్ లైట్ ఫరిస్తాగా ఉన్నారో, వారే ఎగరగలరు. ఎటువంటి వ్యర్థ చింతన లేదు, ఎటువంటి చింతా లేదు. బాబా నడిపిస్తున్నారు, మనమందరమూ సంతోషంతో నడుస్తున్నాము. బాబా దృష్టి ఎంతటి మహా సుఖకారి! నేనైతే ఎప్పుడూ ఇదే అంటాను – బాబా, మీరు ఎంత మంచివారు, మమ్మల్ని మీ ఒడిలో కూర్చోబెట్టుకుని దగ్గరకు హత్తుకున్నారు, తరువాత కనురెప్పలపై కూర్చోబెట్టారు, కనురెప్పలపై కూర్చోబెట్టుకుని మొత్తము విశ్వములో త్రిప్పారు. నాకైతే 40 సంవత్సరాలు విశ్వ సేవ చేసే భాగ్యాన్ని భగవంతుడు ఇచ్చారు. నా బాబా ఎలాంటివారు, అన్నదానిని చెప్పేందుకు 4-5 నిమిషాలు శాంతిలో కూర్చున్నట్లయితే నేను ఎంతటి అదృష్టవంతురాలినో అనిపిస్తుంది, బాబా దృష్టి సుఖం, శాంతి, ప్రేమ, ఆనందములతో నింపేస్తుంది. బాబా ఎంత శక్తిని ఇస్తున్నారు, చాలా అద్భుతమనిపిస్తుంది. మనము ఆత్మాభిమానిగా ఉన్నట్లయితే లైట్‌గా, లవ్‌ఫుల్‌గా ఉంటాము, ఇంకా పైన ఉన్నవారు శక్తిని ఇస్తారు కనుక మైట్ (శక్తి) వచ్చేస్తుంది. సమయాన్ని సఫలము చేసుకునేందుకు మనకు బాబా మీరు ఆత్మలు, నాకు చెందినవారు అని ఎంతటి మంచి వివేకము మరియు ట్రైనింగ్‌ను ఇచ్చారు! బాబాకు చెందినవారిగా అయ్యి ఎంతటి అతీతంగా అవుతారో అంతగానే ప్రభువుకు ప్రియులుగా అవ్వాలి. ఈ జీవితములో పరమాత్మ ప్రేమ ఎంతగానో లభించింది మరియు మనము ఏదైతే ప్రేమతో కూడిన పాలనను తీసుకుంటున్నామో దాని ద్వారా దేవతగా అయితే తరువాత అవుతాము కానీ దానికి ముందు ఫరిస్తాలుగా అయ్యాము అనిపిస్తుంది. పక్షి మరియు పరదేశీ, రెండూ ఎవరి సంబంధములో ఉండవు కనుక అవి ఫ్రీగా ఉంటాయి, ఎప్పుడూ ఎగురుతూ ఉంటాయి అని అంటారు. ఏ కర్మలో కూడా, ఎక్కడా కూడా, ఎటువంటి స్వభావ సంస్కారాలలో కూడా ఎటువంటి ఫీలింగ్ ఉండకూడదు. నేను అదృష్ట ఆత్మనేనా అని ప్రతి ఒక్కరూ తమ జీవితమును చూసుకోవాలి. సంతోషాన్ని గురించి అడగాలంటే నన్ను అడగండి. సదా సంతోషంగా ఉండటము చాలా పెద్ద విషయము. ఎవరిని చూసినా నాకు వారందరి గుణము చాలా మంచిగా కనిపిస్తుంది. అందరూ మంచివారు, ఇక్కడి నుండి పాదాల వరకు సర్వగుణ సంపన్నంగా అవుతున్నారు. కానీ దీనికి ముందు 16 కళల సంపూర్ణంగా కూడా అవ్వాలి. జడమైన లేక చైతన్యమైన దేనిలోనూ ఆకర్షణ లేక లొంగుబాటు ఉండకూడదు. బాబా ఎంత సింపుల్ లైఫ్‌స్టైల్‌ను తయారుచేసారంటే ఒకరినొకరు చూసుకుంటూ అంటు కట్టడం మొదలైంది, మంచి తోట అయిపోయింది. మనమందరమూ ఈ తోటకు చెందిన సుగంధభరిత పుష్పాలుగా అయ్యాము, చెప్పండి, ఇటువంటి సుగంధము నలువైపులా వ్యాపిస్తూ ఉంది కదా.

ఇకపోతే, మీరందరూ బాప్‌దాదా నుండి లభించిన హోమ్‌వర్క్ అనుసారంగా తప్పకుండా మనసు డ్యాన్స్‌ను చేస్తూ, మనసు మౌనాన్ని పెట్టుకుని చాలా మంచి-మంచి అనుభవాలు చేసి ఉంటారు. బాప్‌దాదాకు తప్పకుండా అందరూ తమ-తమ రిజల్టును తప్పక ఇస్తారు.

అచ్ఛా – అందరికీ చాలా మంచి మంచి హృదయపూర్వక, స్నేహభరిత ప్రియస్మృతులు.

ఈశ్వరీయ సేవలో

జానకిదాది.

## "ఆజ్ఞాకారి, నమ్మకస్థులుగా అవ్వండి"

1. బాబా ద్వారా ఏ ఆజ్ఞలైతే లభించాయో ఆ ఆజ్ఞలే బాబా అడుగులు. కనుక అడుగులో అడుగు వేస్తూ నడుస్తూ వెళ్ళండి. పిల్లలు అంటేనే బాబా యొక్క ఫుట్ స్టెప్స్(పాద గుర్తులు)పై నడిచేవారు. బాబా ఎలా చెప్తే అలా చేసేవారు. బాబా చెప్పటము, పిల్లలు చెయ్యటము - ఇటువంటి వారినే నంబర్‌వన్ ఆజ్ఞాకారి అని అంటారు.

2. బాబా డైరెక్షన్ ఏదో, శ్రీమతము ఏదో, దానిని ఆ రూపములోనే ఆచరించటము - దీనినే ఆజ్ఞాకారిగా అవ్వటము అని అంటారు. బ్రాహ్మణ పిల్లలకు ప్రతి విషయములో ఏ డైరెక్షన్‌లైతే లభించాయో వాటిలో ఎవర్‌రెడీగా ఉండాలి. సంకల్పమాత్రము కూడా మన్మతము లేక పరమతములు మిక్స్ అవ్వకూడదు, శ్రీమతముపై నడిచే శ్రేష్ఠ ఆత్మ అని అప్పుడే అంటారు.

3. ఎవరి సంకల్పములలోనైనా లేక స్వప్నములోనైనా కూడా బాబా, బాబా కర్తవ్యము మరియు బాబా మహిమలు, బాబా జ్ఞానము తప్ప మరేదీ కనిపించకుండా ఉంటుందో, వారే సంపూర్ణ నమ్మకస్థులు. ఒక్క బాబా తప్ప ఇతరులెవ్వరూ లేరు. ఇటువంటి నమ్మకస్థులు, ఆజ్ఞాకారుల ప్రాక్టికల్ నడవడికలో సత్యత మరియు స్వచ్ఛత కనిపిస్తాయి. ఒకవేళ ఒక్కరి సాంగత్యములో సదా బుద్ధి యొక్క లగనము ఉన్నట్లయితే అనేక సాంగత్యాల ప్రభావము పడదు.

4. సంపూర్ణ నమ్మకస్థుల ముఖ్య గుణము ఏముంటుందంటే ప్రాణం ఇవ్వాల్సి వచ్చినా కానీ పట్టించుకోకుండా ప్రతి వస్తువును సంభాళిస్తారు. ఏ వస్తువునూ వ్యర్థపరచరు, నష్టపరచరు. ఒకవేళ సంకల్పాలు, సమయము, మాటలు మరియు కర్మలు - ఈ నాలుగింటిలో దేనినైనా వ్యర్థంగా పోగొట్టుకున్నట్లయితే లేక నష్ట ఖాతాలోకి పోతున్నట్లైతే వారిని సంపూర్ణ నమ్మకస్థులు అని ఎలా అనగలము!

5. 'నన్ను ఒక్కరినే గుర్తు చెయ్యండి' అన్నది బాబా ఆజ్ఞ. ఒకవేళ ఈ ఆజ్ఞను పాలన చేసినట్లయితే ఆజ్ఞాకారీ పిల్లలకు బాబా ఆశీర్వాదాలు లభిస్తాయి మరియు అన్నీ సహజమైపోతాయి. లౌకిక సంబంధములో కూడా ఆజ్ఞాకారీ పిల్లలపై తల్లిదండ్రులకు చాలా స్నేహము ఉంటుంది. అది అల్పకాలిక స్నేహము మరియు ఇది అవినాశీ స్నేహము. ఈ ఒక్క జన్మకు చెందిన ఆశీర్వాదాలు అనేక జన్మలు తోడుగా ఉంటాయి.

6. బాప్‌దాదా అమృతవేళ నుండి రాత్రి నిద్రించేవరకు మనసా-వాచా-కర్మలలో మరియు సంబంధ-సంపర్కములలో ఎలా నడవాలి మరియు ఎలా ఉండాలి అన్నదానిని అందరి కోసం శ్రీమతమును అనగా ఆజ్ఞను ఇచ్చారు. ప్రతి కర్మలో మనసా స్థితి ఎలా ఉండాలి అన్నదాని డైరెక్షన్ లేక ఆజ్ఞ లభించి ఉంది. ఆ ఆజ్ఞ ప్రమాణంగా నడుస్తూ వెళ్ళండి. పరమాత్మ ఆశీర్వాదాలను ప్రాప్తి చేసుకునేందుకు ఆధారము ఇదే. వీరి ఆశీర్వాదాల కారణంగా ఆజ్ఞాకారీ పిల్లలు సదా డబల్‌లైట్, ఎగిరే కళను అనుభవము చేస్తారు.

7. బాప్‌దాదా ఆజ్ఞ - ఏ ఆత్మకైనా దుఃఖాన్నివ్వకండి, దుఃఖాన్ని తీసుకోకండి. చాలా మంది పిల్లలు దుఃఖాన్ని ఇవ్వరు కానీ తీసుకుంటుంటారు. ఇది కూడా వ్యర్థ సంకల్పాలను నడిపించేందుకు కారణంగా అవుతాయి. ఏదైనా వ్యర్థ విషయాన్ని విని దుఃఖితులుగా అవ్వటము, ఇటువంటి చిన్న-చిన్న అవజ్ఞలు కూడా మనసును భారీగా చేస్తాయి మరియు భారీ అయిన కారణంగా ఉన్నత స్థితి వైపుకు ఎగరలేరు.

8. పిల్లలూ, వ్యర్థాన్ని ఆలోచించకండి, వ్యర్థాన్ని చూడకండి, వ్యర్థాన్ని వినకండి, వ్యర్థాన్ని మాట్లాడకండి, వ్యర్థ కర్మలలో సమయాన్ని పోగొట్టుకోకండి - అని బాప్‌దాదా ఆజ్ఞ లభించి ఉంది. మీరు చెడునుండైతే దూరమయ్యారు. ఇప్పుడు ఇటువంటి ఆజ్ఞాకారీ చరిత్రకు సంబంధించిన చిత్రాన్ని తయారు చేసినట్లయితే పరమాత్మ ఆశీర్వాదాలకు అధికారిగా అయిపోతారు.

9. పిల్లలూ, అమృతవేళ విధిపూర్వకంగా శక్తిశాలీ స్మృతిలో ఉండండి, కర్మయోగిగా అయ్యి నిమిత్త భావముతో,

నిర్మాణులగా అయ్యి ప్రతి కర్మ చెయ్యండి అన్నది బాబా ఆజ్ఞ. అలాగే దృష్టి, వృత్తిలో ఎలా ఉండాలన్న ఆజ్ఞ అందరికీ లభించి ఉంది. ఒకవేళ ఈ ఆజ్ఞలను విధిపూర్వకంగా పాలన చేస్తూ నడిచినట్లయితే సదా అతీంద్రియ సుఖము మరియు సంతోషములతో సంపన్నమైన శాంతి స్థితి యొక్క అనుభవమును చేస్తూ ఉంటారు.

10. పిల్లలూ, తనువు-మనసు-ధనము మరియు జనము - వీటన్నింటినీ బాబాకు చెందినవిగా భావించండి. ఏ సంకల్పములు చేసినా అవి పాజిటివ్‌గా ఉండాలి, పాజిటివ్ ఆలోచించండి, శుభభావనతో కూడిన సంకల్పములను చెయ్యండి. దేహాభిమానముకు చెందిన 'నేను మరియు నాది' అన్నవాటి నుండి దూరంగా ఉండండి, ఇవి రెండూ మాయ వచ్చేందుకు ద్వారాలు. సంకల్పాలు, సమయము మరియు శ్వాసలు బ్రాహ్మణ జీవిత అమూల్య ఖజానాలు, వీటిని వ్యర్థంగా పోగొట్టకండి. జమ చెయ్యండి.

11. సమర్థంగా ఉండేందుకు ఆధారము - సదా మరియు స్వతహాగా ఆజ్ఞాకారిగా అవ్వడము. బాప్‌దాదా చెప్పిన మొదటి ముఖ్యమైన ఆజ్ఞ - పవిత్రంగా అవ్వండి, కామజీతులుగా అవ్వండి. ఈ ఆజ్ఞను పాటించడంలో మెజారిటీ పాస్ అవుతారు. కానీ దాని రెండవ సోదరుడు క్రోధము. ఇందులో అప్పుడప్పుడు సగం మంది ఫెయిల్ అవుతున్నారు. క్రోధం చెయ్యలేదు కానీ కొంచెం ఆవేశం అయితే ప్రదర్శించాల్సి వస్తుంది అని కొంతమంది పిల్లలు అంటారు. ఇది కూడా ఆజ్ఞను ఉల్లంఘించినట్లే కదా. ఇది సంతోషాన్ని అనుభవం చెయ్యనివ్వదు.

12. ఏ పిల్లలైతే అమృతవేళ నుండి రాత్రి వరకు రోజంతటి దినచర్యలోని ప్రతి కర్మను ఆజ్ఞ ప్రమాణంగా చేస్తారో వారు ఎప్పుడూ శ్రమను అనుభవం చెయ్యరు. ఆజ్ఞాకారిగా అయ్యి ఉన్నందుకు వారికి విశేషమైన ఫలితంగా బాబా ఆశీర్వాదాలు అనుభవం అవుతాయి, వారి ప్రతి అడుగు ఫలప్రదంగా ఉంటుంది.

13. ఆజ్ఞాకారీ పిల్లలు సదా సంతుష్టతను అనుభవం చేస్తారు. వారికి మూడు రకాల సంతుష్టతలు స్వతహాగా మరియు సదా అనుభవం అవుతాయి. 1 - వారు స్వయం సంతుష్టంగా ఉంటారు, 2 - విధి పూర్వకంగా కర్మ చేసినందుకు సఫలత అనే ఫలము ప్రాప్తించినందుకు సంతుష్టంగా ఉంటారు, 3 - సంబంధ సంపర్కంలో కూడా వారితో అందరూ సంతుష్టంగా ఉంటారు.

14. ఆజ్ఞాకారీ పిల్లల ప్రతి కర్మ ఆజ్ఞానుసారంగా జరుగుతుంది కనుక శ్రేష్ఠంగా ఉంటుంది. కనుక ఏ కర్మ కూడా బుద్ధి లేదా మనసును విచలితం చెయ్యదు. ఈ కర్మను సరిగ్గా చేసానా లేదా అని సంకల్పం కూడా రాదు. వారు ఆజ్ఞానుసారంగా నడుచుకున్న కారణంగా సదా తేలికగా ఉంటారు ఎందుకంటే కర్మబంధనానికి వశమైన ఏ కర్మనూ చెయ్యరు. ప్రతి కర్మను ఆజ్ఞానుసారంగా చేసిన కారణంగా పరమాత్మ ఆశీర్వాదాల ప్రాప్తికి ఫలస్వరూపంగా సదా ఆంతరిక ఆత్మవిశ్వాసం, అతీంద్రియ సుఖం మరియు నిండుతనాన్ని అనుభవం చేసుకుంటారు.

15. ఆజ్ఞాకారీ పిల్లలు శ్రీమతం లేనిదే ఒక్క సెకండు లేదా ఒక్క పైసాను కూడా ఉపయోగించరు. అంతా పరమాత్మకే అయిపోయినప్పుడు, స్వయం కోసం లేక ఇతరుల కోసం ఎలా ఉపయోగించగలరు? డైరెక్షన్ అనుసారంగా చేస్తారు. లేకపోతే భగవంతుడు ఇచ్చిన ప్రసాదంలో కల్తీ చేసినట్లు అవుతుంది. కొంత ధనమైనా డైరెక్షన్ ప్రమాణంగా కాక విరుద్ధంగా వినియోగిస్తే ఆ ధనము మనసును లాగుతుంది. మనసు, తనువును లాగుతుంది, ఇబ్బంది పెడుతుంది.

16. బాబా సమానంగా అవ్వడానికి ఆజ్ఞాకారిగా అవ్వడమే సహజమైన విధి. ఆజ్ఞాకారీ పిల్లలు సదా శ్రీమతంపై నడుస్తూ ఉంటారు, అందుకే మన్మతము లేక పరమతమును కలపరు , కనుక ఏ పరిస్థితి అయినా వారిని క్రిందకు తీసుకురాలేదు, వారు సహజంగానే విఘ్న వినాశకులుగా అవుతారు.